

పోడు భూములు పట్టాలు పంపిణీ

చేసిన నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఎనిమిది తండా 19 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలను రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూములకు పట్టాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు భూములను పట్టాలు చేసి వారికి భూయజమానులుగా గుర్తించిందని అన్నారు మూడు భూములు పట్టాలు అందుకున్న గిరిజనులు ఎంతో సంతోషపడ్డారు. 10 లక్షల రూపాయల వ్యయంతో తహసీల్దార్ కార్యాలయాదనపు గదిని నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 శుక్రవారం 21 జూలై 2023

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ మహమ్మదాబాద్

మండలంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గురువారం తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కారణంగా త్రాగునీరు కలుషితం కాకుండా, గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి. పాత ఇండ్లలో నివసిస్తున్న కుటుం బీకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కరెంటు స్తంభాల దగ్గరకు వెళ్ళరాదు, రైతులు వ్యవసాయ పొలాల్లోకి వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలి,అత్యవసరంగా ఉంటేనే బయటకి వెళ్లాలని మండల ప్రజలకు తహసీల్దార్ ఆంజనేయులు సూచించారు.

కార్పొరేషన్లు కనుమరుగు

- బీసీలకు రూ. లక్ష ,దళితులకు 10 లక్షలు..
- కార్పొరేషన్లను కనుమరుగు చేస్తున్న పాలకులు
- నాడు హౌజింగ్ ఆర్‌డబ్ల్యూఎస్ నేడు కార్పొరేషన్‌లు



వెయ్యి మందిలో ఒకరికి దళితబందు, 20 వేల మందిలో ఒకరికి బీసీలకు లక్ష ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పి హడావుడి చేస్తున్నారు. చిరు సహాయం చేస్తూ... కార్పోరేషన్‌లను నామమాత్రం చేస్తున్నారు. మొన్న హౌజింగ్, నిన్న ఆర్‌డబ్ల్యూఎస్, నేడు కార్పోరేషన్లను ఖతం చేస్తున్నారు. దీంతో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో పాటు బీసీ కార్పోరేషన్ ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. దీంతో ఏటా కార్పోరేషన్‌ల ద్వారా సహాయం పొందే వేలాది మంది దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పోరేషన్ ద్వారా సహకారం పొందే వారి సంఖ్య ప్రతి ఏటా వేలల్లో ఉంటుంది. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గతంలో కార్లు,టిప్పర్లు, డోజర్లు, ట్రాక్టర్లు, జేసీబీ లు, ఇలా అనేక వాటికి ఆర్థిక సహాయం చేశారు. చిన్న పరిశ్రమలకు సైతం ఆర్థిక సహాయం అందజేశారు. వీటితో పాటు రైతులకు కార్మికులకు సైతం అనుబంద రుణాలను అందజేశారు. ఇక దళిత బందు వచ్చిన తర్వాత గ్రామానికి ఒకరికైనా ఇవ్వలేదు. దళిత యువతకు ఆర్థిక సహకారం చేసే అవ కాశాలు దాదాపు కనుమరుగు అయ్యాయి. పరిమితంగా సహకరించే దళితబందుతో పాటు ఎస్సీ,ఎస్టీ యువతకు చేయూత ఇచ్చే ఎస్సీ కార్పోరేషన్‌ను ఇవ్వాలని దళిత యువత కోరారు. ముఖ్యంగా వీరికి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఎస్సీ సబ్‌ప్లాన్‌ను సైతం విస్మరించారు. దీనికి పెట్టే ప్రత్యేక బడ్జెట్ విషయం లోనూ... నీళి నీడలు కమ్ముకున్నాయి. ఎస్సీలతో పాటు ఎస్టీలకు ఇచ్చే నిధులకు సైతం కోతలు విధిస్తున్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే నిధులను కార్పోరేషన్ ద్వారా ఖర్చు చేయాలని సంఘాలు కోరుతున్నారు.

బీసీ కార్పోరేషన్‌ను సైతం నిర్వీర్యం చేయనున్నారు. బీసీలకు లక్ష సహాయం అంటూ చెబుతున్నారు. పది మందిలో ఒకరికి లక్ష సహాయం అంటూ మిగితా వారిని విస్మరిస్తున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బీసీల కోసం లక్ష సహాయాన్ని ప్రకటించింది. దళితులకు ఒక్కొరికి రూ. 10 లక్షలు కేటాయించింది. బీసీలకు మాత్రము లక్ష ఇవ్వడమేమిటని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేయడానికే

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొదట డబల్‌బెడ్ రూముల పేరుతో హౌజింగ్‌బోర్డును రద్దు చేశారు.దీంతో అనేక మంది దళితులు, బీసీలకు ఇంటి కోసం ఎవరిని అడగాలో తెలియని స్థితి నెలకొన్నది. డబల్‌బెడ్ రూములను నిర్మించి ఇవ్వడంలో పారదర్శకత లేదనే ఆరోపణలు ఉన్నాయి. వెనువెంటనే మిషన్‌బగీరథ ద్వారా ప్రతి ఇంటికి సాగు నీరు ఇస్తున్నామని చెబుతూ.. ఆర్‌డబ్ల్యూఎస్‌ను రద్దు చేశారు. ఆతర్వాత పట్వారి వ్యవస్థను రద్దు చేసి వీరిని మరో ప్రభుత్వ రంగ సంస్థలో విలీనం చేశారు. తాజాగా కార్పోరేషన్లను తొలగించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ,కార్పోరేషన్‌ల ద్వారా ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది లబ్ధపొందుతున్నారు. వీరంతా సంఘటితంగా ప్రశ్నించకూడదని ఈ చర్యలకు పాల్పడుతున్నారు.

కార్పోరేషన్‌లను కాపాడుకుందాం

రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లను ఎత్తేయడానికి కుట్రలు పన్నుతున్నది. దళిత బందు పేరుతో రూ. 10 ఇవ్వడానికి స్వాగతిస్తున్నాం. అయితే దీని పేరుతో ఎస్సీ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేస్తుంటే చూస్తు ఊరుకోం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తారను కుంటే మరింత నిర్వీర్యం చేయడం సరికాదు. ప్రభుత్వ ఆలోచన మానుకోకపోతే.. లబ్ధిదారుల చేత ఆందోళన చేస్తాం.

కుర్మయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్ జిల్లా

25వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల ఆందోళన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరింది. గురువారం ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు మాట్లాడుతూ గత 25 రోజులుగా స్కూల్ స్వీపర్ల ఆందోళన చూసి ఈ ప్రభుత్వం కనీస వేతనం 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్డ్ బెనిఫిట్ ఇవ్వాలని, మరణించిన వారిస్థానంలో వారి వారసులకు నియమ పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్కూల్ స్వీపర్లు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం చూస్తుంటే ఉన్నత విద్యపై సమితి తల్లి ప్రేమ చూస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సర లు గడుస్తున్న ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమోషన్ వచ్చాయి కానీ జీతభత్యాలు పెరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కారు అలివేన్సులు, పేపర్ బిల్లు , అలవెన్స్ మంత్రుల జీతాలు ఎమ్మెల్యేల జీతాలువిపరీతంగా పెంచుకున్నారు, తప్ప స్కూల్ స్లీపర్ల కి నెలకు 1623 నెలకు 4000 ఇవ్వడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు చేసిన జీవోలు విడుదల చేసిన వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్కూల్ స్లీపర్ లందరికీ కనీస వేతనం 27,000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షులు విజయ కుమార్ వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్ , బాలరాజ్, నాగరాజు దేవరకద్ర మండల్ జయమ్మ ఆంజనేయులు గౌడ్ ధన్వాడ మండల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాయి చంద్ సతీమణి రజిని ని అభినందించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించిన సాయిచంద్ సతీమణి రజిని నా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు. గురువారం ఆమె చాంబర్లో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడని ఆయన కుటుంబానికి సీఎం కేసీఆర్ అండగా నిలిచి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

22న వికలాంగులకు మెగా హెల్త్ క్యాంప్

కందనూలు : జిల్లాలోని వికలాంగులకు ఆకార్ ఆశా ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 జూలై శనివారం పాలెం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆకార్ ఆశా హాస్పిటల్ హైదరాబాద్ వారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల వికలాంగులకు ఉచిత శరీర పునర్నిర్మాణ శస్త్ర చికిత్సల కోసం ఉచిత పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

కో-ఆపరేటివ్ సొసైటీ నూతన డైరెక్టర్ల ఎన్నిక

మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన డైరెక్టర్ల ఎంపిక జరిగింది. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పి ఉమ్మడి జిల్లా కో ఆపరేటివ్ అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి పదిమంది నూతన డైరెక్టర్లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. రుణం మొత్తం 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. సభ్యులు ఎవరైనా నిర్వహిస్తూ చనిపోతే వారి సభ్యత్వం, నగదు 30 వేలు, పదవి విరమణ పొందిన సభ్యులైతే 20 వేలు కలిపి వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. సొసైటీలో సభ్యత్వం ఉన్న వారి పిల్లలు చదులలో మెరిట్ వచ్చిన వారికి నగదు ప్రోత్సహకం కూడా ఇస్తామని చెప్పారు ఈ సమావేశం లో అదనపు అదనపు ఎస్పి రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి శ్రీనివాసులు, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటయ్య, సొసైటీ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలలో మున్సిపాలిటీ బోర్డు ఏర్పాటు



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ 10 శాతం భూములలో మున్సిపల్ అధికారులు హెచ్చరిక బోర్లను ఏర్పాటు చేశారు. గతవారం పదవ వార్డు కౌన్సిలర్ రాజు పట్టణంలోని వివిధ వెంచర్లలో రియల్ వ్యాపారులు మున్సిపల్ కార్యాల యానికి వదిలిన 10 శాతం భూములను కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని వివిధ వెంచర్లలో ప్రభుత్వానికి వదిలేసిన 10 శాతం భూములలో ప్రభుత్వ స్థలమని బోర్డులను ఏర్పాటు చేశారు.

ఎస్సీ వర్గీకరణ ఆశయ సాధనలో అంతిమ పోరాటానికి సిద్ధం కావాలి.

అచ్చంపేట : బీ ఎస్సీ వర్గీకరణ సాధనలో అంతిమ పోరాటానికి మాదిగలు, మాదిగ ఉప కులాలు సిద్ధం కావాలని ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి ఇన్చార్జి బుక్కపురం మహేష్ పిలుపునిచ్చారు. గురువారంనియోజకవర్గ స్థాయి ఎం ఎస్ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం. నిర్వహించారు ఈ సందర్భంగా మహేష్ పాల్గొని మాట్లాడారుఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ లో మాదిగల విశ్వరూప మహాసభ. నిర్వహించడం జరుగుతుందని నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లో ప్రతి కాలేజీ నుండి మాదిగ లు, మాదిగ ఉపకులాల విద్యార్థులు హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి నేతలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్పున్నారే గానీ చేతల్లో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ కొయ్యల భారత్, తాలూకా ఇంచార్జి చిట్టిగొరి పవన్ మాదిగ,సురేష్ మాదిగ, మల్లేష్, ప్రభాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్న.. ఇళ్లకు నోచుకోని నిరుపేదలు

- ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్.

నవతెలంగాణ - ఊరుకొండ

ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏళ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ విమర్శించారు. గురువారం జడ్చర్ల నియోజకవర్గంలోని ఊరుకొండ మండలంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఊరుకొండ మండల అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు అధ్వర్యంలో అన్నీ గ్రామ పంచాయతీలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసే కార్యక్రమం చేపట్టారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడి 9 ఎడ్లు గడుస్తున్నా కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క నిరుపేదకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసిన దాఖలాలు లేవనీ.. నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉండి గత ఎన్నికలలో కెసిఆర్ ఇచ్చిన హామీతో వారి మాటలను నమ్మిన ఊరుకొండ ప్రజలు ఓట్లు వేసి జడ్చర్ల నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను రెండు సార్లు గెలిపిస్తే మా మండలంలో ఇప్పటికీ ఎక్కడ కూడా ఇల్లు కట్టించకపోవడం కాకుండా కనీసం మంజూరు కూడా చెయ్యలేని దుస్థితి నెలకొందని వారు విమర్శించారు. వ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ నర్స్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు బ్రహ్మచారి, దళిత మోర్చ అధ్యక్షులు మహేందర్, దళిత మోర్చా నాయకులు రాఘవేందర్, శివశంకర్, ఓబిసి మోర్చ నాయకులు శ్రీను, లక్ష్మణ్, శ్రీకాంత్, రాజనారం రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో కృత్తిమ మేధస్సు వైద్యం

- ఎస్‌విఎస్‌లో ఎం.ఆర్.ఐ స్కాన్ ను ప్రారంభం
- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని పేదలందరికీ అందుబాటులో కృతిమం మేధా యంత్రంతో వైద్య సదుపాయం అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఎస్ వి ఎస్ లో ఎం ఆర్ ఐ స్కాన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో అర్థం రోగాల బారిన పడిన వారు దూర ప్రాంతాలకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోజులు ఉన్నాయని వారు తెలిపారు. మన రాష్ట్రంలో ఇప్పుడు జిల్లా కేంద్రంలోని కృతమ మేధస్సు కూడినయంత్ర వైద్యములో అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ యంత్రం సహాయంతో శరీరంలోని ముఖ్యమైన భాగాలను స్కాన్ చేసి రోగాన్ని గుర్తించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఆస్పత్రి డైరెక్టర్ కె జై రెడ్డి మాట్లాడుతూ ఎస్ వి ఎస్ వైద్య కళాశాలలో అత్యంత అధునాతనమైన ఎం.ఆర్.ఐ స్కాను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కృత్తిమ మేధస్సు యంత్రంతో రోగిని స్కాన్ చేసిన వెంటనే 5 నుండి 7 నిమిషాలలో చిత్రం నాన్యతో కూడిన ఫలితం గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. మెదడు, వెన్నముక్క, ఎముకలు, కీళ్లు, గుండె, రక్తనాళాలు, గర్భాశయం కాలేయం మొదలగు శరీరంలోని వివిధ భాగాలను స్కాన్ చేయడం ద్వారా వెంటనే పరిశీలించడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్లు కృష్ణారెడ్డి,, కేజే రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం అదనపు గదిని ప్రారంభం

నవతెలంగాణ హన్వాడ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అదనపు గదిని గురువారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో గదుల కొరత ఉందని అందుకే అదనపు గది నిర్మాణం చేపట్టామని అన్నారు తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు ఉన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్



నవతెలంగాణ - జడ్చర్ల

గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో రోడ్లు జల మ యంగా మారాయని అలాగే పాత గోడలు శిథిల వాసులు ఇండ్లలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ గురు వారం తెలిపారు. పట్టణంలోని నల్లకుంట సిగ్నల్ గడ్డ 23వ వార్డులలో రోడ్లను మరమ్మత్తు చేయడంతో పాటు శిథిలవస్థ్థి ఉన్న ఇండ్లను గుర్తించి వారికి సూచనలు చేశారు. వర్షం ఇలాగే ఉంటే పాత ఇండ్లలో ఉన్న ప్రజలను స్థానికంగా ఏదైనా కమిటీ హాల్ గాని ఫంక్షన్ హాల్ లో కానీ తాత్కాలికంగా ఉండేందుకు షెల్టర్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామదాసు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు పదవి విరమణ తర్వాత ఎంతో ఉపయోగపడే పాత పెన్షన్ విధానం మళ్లీ తీసుకు రావాలని వారు డిమాండ్ చేశారు. నెల మొదటి తేదీనే పెన్షనర్లకు పెన్షన్ చెల్లించాలని, పెన్షనర్స్ ఎదుర్కొంటున్న14 రకాల డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద జోరువానలో పెన్షనర్స్ నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి. నర సింహ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యో గులను ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని సకాలంలో రావలసిన బకాయిలు రావడం లేదని సమస్యలు పరిస్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని అన్నారు. అనంతరం ఏఓ గారికి సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి. రాములు, కార్యదర్శి ఎన్. కిష్టయ్య, నాయకులు టి. ఈశ్వరయ్య, డబ్ల్యూ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ కలెక్టర్‌ను ఘన సన్మానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ యాదవ్ బదిలీపై మెదక్ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వెళుతున్న సందర్భంగా సన్మానిస్తున్న అఖిలభారత యాదవ మహాసభ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో రాష్ట్ర కార్యదర్శి వై రవికుమార్ యాదవ్, తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజన్న యాదవ్, భరత్ కుమార్ యాదవ్, వేదిక రాష్ట్ర నాయకులు జుర్రు నారాయణ యాదవ్, కృష్ణమోహన్ యాదవ్, యాదవ్స్ పెళ్లిళ్లు కన్వీనర్ రవి ప్రకాష్ యాదవ్ స్వప్న యాదవ్ ఆమెను కలసి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ పద్మశ్రీ జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. వారు బదిలీపై ఈ జిల్లాను వీడుతున్నదనో ఈ జిల్లాకు నష్టం జరుగుతుందని భవిష్యత్తులో వారు నిర్వహించ బోయే మెదక్ జిల్లాలో కూడా ఇంతకంటే మెరుగైన సేవలు అందించి వారు ఉత్తమ రీతిలో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు చాలా మంచి వారని వారు అందించిన సహకారం మర్చిపోలేనిదని తెలిపారు.

గొల్ల కురుమల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం :ఎంపీపీ జడ్పీటీసీ



నవ తెలంగాణ- మిడ్జిల్

గొల్ల కురుమలను ఆర్థిక బలోపేతం కోసమే లక్ష్యంగా ముఖ్య మంత్రి కేసీఆర్ గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చారని ఎంపీపీ బరిగల సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. గురువారం మండలంలోని వాడ్యల్ గ్రామంలో సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులతో కలిసి గొల్ల కురుమలకు ఆరు గొర్రెల యూనిటీలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో ఉన్న కురుమ యాదవ సోదరులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో వారికి గొర్రెలుపంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .సీఎం కెసిఆర్ అన్నికులాల్లో ఉన్నపేద ప్రజలను అదుకునే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు అని అన్నారు .రానున్నరోజుల్లో బీసీకులాల వారికి మరిన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేయనున్నారు అని అన్నారు. జిల్లా నాయకులు సుధాబాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పాండు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, నాయ కులుఎల్లయ్యయాదవ్, వెంకటయ్య, నర్సింహ,భద్రయ్య,జగన్ గౌడ్ , హన్మంతు,జంగయ్య,బిక్షపతి, వెటర్నరీ డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో తడుస్తూ ఆందోళనలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్షాన్ని లెక్కచేయకుండా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. గురువారం భూత్పూర్, మూసాపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె 16వ రోజుకు సందర్భంగా ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ కుండ పోత వర్షం ఉన్నా కూడా వర్షంలో నిలబడి తడుచుకుంటా నినాదాలు ఇస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం దృశ్యాలను చూసి ఈ ప్రభుత్వం స్పందించాలని వారు అన్నారు. మూసాపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె డిమాండ్లు పరిష్కాం మయ్యేంతవరకు కొనసాగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎర్రవెల్లి దయాకర్ రావు ,హరీష్ రావు సమ్మె విరమిస్తే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారన్నారు. కానీ సమ్మె డిమాండ్స్ పరిష్కారమైనంతవరకు విరమించ నిర్మించేది లేదని ఈ సందర్భంగా చెప్పారు. కనీసంగా వారి వేతనాలు 15,600 ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో మూసాపేట అధ్యక్ష కార్యదర్శులు వేముల మధు బాల నరసింహ , నాగన్న హనుమంతు భూత్పూర్ లో వెంకటేష్ గౌడ్, ఖైబు, నారాయణ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో ఆర్థిక చేయుత

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటికి చెందిన తాపీ మేస్త్రీ ఉప్పరి జగన్నాథం అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి గురువారం నిర్వహించబోయే మృతుని అంత్క్రియల నిమిత్తం? రూ.5వేలు ఆర్థిక సహాయం స్థానిక నేతల చేత బాధిత కుటుంబానికి అందచేయించారు. అలాగే మండల పరిధిలోని శాఖపూర్ గ్రామంలో అనారోగ్యంతో పింజరి ఉషన్ మరణించిన విషయం స్థానిక యువకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి గురువారం నిర్వహించే మృతుని దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయంగా? రూ.5వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందచేయించారు. ఆపద సమయంలో ఆర్థికంగా చేయుత నిచ్చిన మేఘారెడ్డికి మృతుల కుటుంబాల



సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు రంజిత్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతయ్య, గొల్ల రామకృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, మధు, శివశంకర్, భరత్ నాయుడు, ఆనంద్, కురుమన్న, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఉప్పరి జగన్నాథం మేస్త్రీకి ఘన నివాళి

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన తాపీ మేస్త్రీ ఉప్పరి జగన్నాథం బుధవారం అనారోగ్యంతో మరణించాడు. గురువారం స్థానిక సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పెబ్బేరు మండల భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు రాములు యాదవ్, జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు రంజిత్ కుమార్, కార్మిక సంఘ నేతలు సురేష్, వెంకటేష్, మైసూరు, బాలయ్య, కృష్ణయ్య, నాగి, కుటుంబ సభ్యులు రాజు సాగర్ పాల్గొన్నారు.

రోడ్డును పరిశీలిలన ఈఈ



పెబ్బేరు : మండల పరిధిలోని పాతపల్లి, చింతలకుంట ఆంజనేయస్వామి రోడ్డును పంచాయతీరాజ్ శాఖ ఈఈ మల్లయ్య గురువారం పరిశీలించినట్లు సర్పంచ్ రవీందర్ నాయుడు తెలిపారు. ఇటీవలే పాతపల్లి నుండి చింతలకుంట ఆంజనేయస్వామి ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి నిరంజన్ రెడ్డి 2కోట్ల 10లక్షలు నిధులు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. నేపథ్యం లో అధికారులు రోడ్డును పరిశీలించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ అశోక్, ఏఈ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

బెస్ట్ అవేలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరుపేద విద్యార్థులకు సైతం ఉత్తమ ప్రైవేట్ పాఠశాలల్లో చదివేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా



విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని బెస్ట్ అవేలబుల్ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు గురువారం ఐడీఓసీ ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లక్కీడిప్ తీసి సీట్లు కేటాయించారు. ఒకటవ తరగతిలో 47మంది, 5వ తరగతిలో 49మంది విద్యార్థులకు లక్కీడిప్ ద్వారా ప్రవేశం కల్పించారు. ఇందులో ఒకటవ తరగతి 47సీట్ల కొరకు 141మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 68మంది బాలురు, 73మంది బాలికలు దరఖాస్తు చేసుకోగా రిజర్వేషన్ ప్రకారం లక్కీడిప్ ద్వారా 32మంది జనరల్ కోటాలో, 15మంది అమ్మాయిలకు 33శాతం రిజర్వేషన్ కోటాలో సీట్లు కేటాయించారు. 5వ తరగతిలో ప్రవేశాలకై 49సీట్లకు గాను 79మంది బాలురు, 46మంది బాలికలు వెరసి 125మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో లక్కీడీప్ ద్వారా 16మంది అమ్మాయిలకు 33శాతం రిజర్వేషన్‌లో సీట్లు కేటాయించి 33సీట్లు జనరల్ కేటగిరీలో సీట్లు కేటాయించారు. ఈ లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించగా, విద్యార్థుల తల్లదండ్రులు ప్రత్యక్షంగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల చదువు పట్ల, వారి ఆరోగ్యం, సుచి శుభ్రత పట్ల శ్రద్ధ తీసుకోవాలనీ తెలియజేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నుషిత, డీసీఓ రవీందర్, జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ యుగేందర్, సూపరిండెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అప్ గ్రేడ్ చేయబడిన జూనియర్ కళాశాలలో గెస్ట్ ఉపాధ్యాయులు, లెక్చరర్లు పిఈటి ,పీడీల పోస్టుల నియామకానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన ప్రాంతీయ సమన్వయకర్త ఆర్ నాగర్జునరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22వ తారీఖున నేరుగా దరఖాస్తు చేసుకొని మహబూబ్నగర్ గిరిజన డిగ్రీ సంక్షేమ కళాశాల తిరుమల హిల్స్ అప్పన్నపల్లిలో నేరుగా డెమో తరగతులకు హాజరు కావచ్చుని ఆయన తెలిపారు. వనపర్తి, పెద్దమందడి ,కేటిదొడ్డి మహబూబ్నగర్ జడ్చర్ల కల్వకుర్తి మున్ననూర్ అచ్చంపేట జూనియర్ కళాశాలలో టీజీటీ పీజీటీ జూనియర్ లెక్చరర్లు పిఈటి పిడి పోస్టులకు 22 వ తేదీన నేరుగా దరఖాస్తు చేసుకుని అదే రోజు నిర్వహించబడే డెమోలకు మహబూబ్‌నగర్‌లోని తిరుమల హిల్స్ లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. ఇతర సమాచారం నిమిత్తం ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లను సంప్రదించాలని తెలిపారు.

రిటైల్, ఔట్‌లేట్ డీలర్ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

వనపర్తి : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా వనపర్తి జిల్లాలో (9) పెట్రోల్ పంప్‌లు, భారత్ పెట్రోలియం లిమిటెడ్ ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో (5) రిటైల్ అవుట్ లెట్ డీలర్ షిప్ కొరకు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని ఇప్పటికే ప్రకటనలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి 9 పెట్రోల్ పంప్‌లకు ఓబీసీ కేటగిరీలో 4, ఓపెన్ కేటగిరీలో 5 కేటాయించినట్లు తెలిపారు. 9 పెట్రోల్ బ్యాంకులలో 1.రంగాపూర్ గ్రామము జాతీయ రహదారిపై, 2.అమరచింత మున్సిపాలిటీలోని 2 కి.మీ పరిధిలో, 3.ఆత్మకూర్ మున్సిపాలిటీ 3 కి.మీ పరిధిలో, 4.పెబ్బేర్ బస్‌స్టాండ్ వైపు 3 కి.మీ పరిధిలో, 5. పెబ్బేర్ నుండి కర్నూల్ రోడ్డు 3 కి.మీ పరిధిలో, 6.కొత్తకోటలో బస్టాండ్, పోలీస్ స్టేషన్ మధ్యలో, 7.శాఖాపూర్ టోల్ ప్లాజా, కనిమెట్ట మధ్యలో, 8.వనపర్తి భగీరథ విగ్రహం నుండి నాగవరం రాజనగరం, 9.బుద్దారం నుండి బిజినేపల్లి 2 కి.మీ పరిధిలో పెట్రోల్ పంప్‌లు నెలకొల్పేందుకు ప్రకటన జారీ



చేసిందన్నారు. ఆసక్తి కలిగిన వారు సెప్టెంబర్ 27వ తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళ్ళ జోగేశ్వర్ రామారావు మొబైల్ నెంబర్ 9597854512కు లేదా www.petrolumpdeaer-chayan.in కు లాగిన్ అయ్యి చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వారు వనపర్తి జిల్లాలో 5 కొత్త పెట్రోల్ పంప్‌ల ఏర్పాటుకే డీలర్ షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన జారీ చేదిందన్నారు. ఇట్టి ప్రకటన జూన్ 28వ తేదీన ఈనాడు, డెక్కన్ క్రానికల్‌లో ప్రచురితమైంది. ఇందులో 2 ఓబీసీ కోటాలో, 3 ఓపెన్ కేటగిరీలో దరఖాస్తులు కోరుతోంది. నూతన భారత్ పెట్రోల్ పంప్ 1.పెబ్బరు మున్సిపాలిటీ పరిధిలో, 2.అడ్డాకల్ టోల్ ప్లాజా, 3.కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో, 4.మదనాపూర్ రైల్వే స్టేషన్ నుండి మదనాపూర్ గ్రామ 5 కి.మీ0 పరిధిలో, 5.రాజాపేట నుండి వనపర్తి పరిధిలో పెట్రోల్ బంక్ నెలకొల్పేందుకు రిటైల్ అవుట్ లెట్ డీలర్ షిప్ కొరకు దరఖాస్తులు కోరుతోందన్నారు. మరిన్ని వివరాలకై కార్తిక్ మలయప్పన్ మొబైల్ నెంబర్ 9894756142 లేదా ప్రీతంసేన్ గుప్తా మొబైల్ నెంబర్ 9073370039కు లేదా www.petrolpumpdealechayan.in లో పూర్తి వివరాలు, నోటిఫికేషన్, నియమ నిబంధనలు చూసుకోవచ్చని తెలిపారు. ల్లాలోని ఔత్సాహికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్త వహించండి

వనపర్తి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గున్యా మొదలగునవి వ్యాధులతోపాటు విష జ్వరాలు వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ప్రతి ఇంట్లోనూ కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సురక్షితమైన నీటిని తాగాలని చిన్నపాటి జ్వరం వచ్చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మీకు అందుబాటులో ఉంటారన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు కూడా ఏదైనా ఇబ్బంది కలిగినచో ఈ టోల్ ఫ్రీ నెంబర్నీ సంప్రదించగలరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వనపర్తి టోల్ ఫ్రీ నెంబర్ 7386994079 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయండి



నవ తెలంగాణ -వనపర్తి

జూలై 21, 22, 23తేదీలలో జరగబోయే సీపీఐ(ఎం) జిల్లా స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీలలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా జాన్‌వెస్లీ, వినయ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

జీపీ కార్మికుల వేతనాలు పెంచాలి : సీఐటీయూ

నవతెలంగాణ -వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె గురువారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని 15 రోజులుగా సమ్మె నడుస్తుందన్నారు. స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తు, జనారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 11వ పీఆర్‌సీ జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ. 15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాద భీమా రూ.10లక్షలు, సాధారణ మరణానికి రూ.5లక్షలు భీమా కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ 17 డిమాండ్లతో గత కొంతకాలంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న చెవిటివానిలా వ్యవహరించడంతో అనివార్యంగా జూలై 6 నుండి సమ్మె చేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాసన సభ తీర్మానం చేయాలని, రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నా కనీస వేతనాల చట్టం అమలు కాక, సెల్యూట్



సన్మానాలతో సరిపెడుతున్నారని వారు మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా కేసీఆర్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిస్టం రద్దుచేసి అందరిని రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి ఇచ్చిన మాట తప్పినాడని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్ 26 తీర్పు ఇచ్చినా రాష్ట్రంలో అమలు చేయలేదని తెలిపారు. సఫాయి కార్మికులు సిఫాయిల్ల ఉద్యమిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, మద్దిలేటి, హన్మంతు, మోహన్, సతీష్, స్వామి, చంద్రయ్య, శ్రీను, రామ్ చంద్రయ్య, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి రైతులే తగిన బుద్ధి చెప్పాలి



కొత్తకోట : రేవంత్‌రెడ్డికి రాష్టంలో ఉండే రైతులే తగిన బుద్ధి చెప్పాలని అప్పరాల సర్పంచ్ హిమబిందు శంకర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు కొండారెడ్డి అన్నారు. గురువారం మండలం అప్పరాల గ్రామ రైతు వేదిక క్లస్టర్‌లో రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, ఉమ్మడి పాలమూరు జిల్లా సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రాబందుల పాలన కాకుండా రైతులే కాపాడుకో వాలన్నారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని గ్రామాల్లో రైతులు మూడు పంటలు కావాలా? లేక 3గంటలు విద్యుత్ కావాలా? అనే దానిపై ప్రతి రైతు చర్చ జరపాలన్నారు. ఈ రైతు సమ్మేళనంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు యం.రాజేశ్వరమ్మ భీంరెడ్డి, సాక బాలనారాయణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేష్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, మాజీ సీడీసీ చైర్మన్ కోట్ల జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనుజీ, రెపీటీసీలు, సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న డీసీఎం.. ఇద్దరు మృతి





పెబ్బేరు : మండలం కేంద్ర సమీపంలోని 44వ జాతీయ రహదారిపై బుధ వారం అర్ధరాత్రి లారీని డీసీఎం వెనుక నుండి ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ జగదీశ్‌రెడ్డి వివరాల ప్రకారం ఎమ్మిగ నూరు ప్రాంతానికి చెందిన డీసీఎం ఓనర్ కం రైతు చిన్నలక్ష్మయ్య(42), రైతు గొల్ల రామకృష్ణ(39) కర్నూలు నుండి హైదరా బాదుకు చెవుల కాయ లోడుతో వెళ్తుండగా, కడప నుండి మహారాష్ట్ర పసుపు లోడ్‌తో వెళ్తున్న లారీని డీసీఎం వెనుక నుండి ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో గొల్ల రామకృష్ణ, చిన్న లక్ష్మయ్య అక్కడికక్కడే మృతిచెందగా డ్రైవర్ యూసూఫ్, జమ్మన్నలకు గాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలను, గాయపడ్డ వారిని అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. డీసీఎం డ్రైవర్ యూసూఫ్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్ రెడ్డి తెలిపారు.

ముసురు వర్షాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్రవ్యాప్తంగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు. ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలనిన్నారు. జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆమె గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరంతరాయంగా



కురుస్తున్న ముసురు వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లతో చేపట్టవలసిన చర్యల గురించి జిల్లా ఎస్పీ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తునందు వల్ల ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని, ఆయా ప్రాంతాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, పెబ్బేరు, చిన్నంబావి, మదనాపూర్, అమారచింత, రేవల్లీ, కృష్ణానది తీరా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్లరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ గారు సూచించారు. గ్రామాలలో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలన్నారు. వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ గారు పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు ఆదేశించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాల పై ప్రజలను జాగృతం చేయాలని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్ లను, మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు అక్కడి సిచువేషన్ అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్ధంగా వుండాలని గ్రామ పోలీసు అధికారులకు సూచించారు.

వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని ,అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. బారి వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఛలో హైదరాబాద్ కోసం తరలిన కేజీబీవి ఉపాధ్యాయులు

నవతెలంగాణ -వనపర్తి

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఛలో ఎస్‌పీడీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయడానికి వనపర్తి జిల్లా నుంచి కేజీబీవీ ఉపాధ్యాయులు భారీగా తరలి వెళ్లారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం బేసిక్-పే అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ





ఆందోళన చేస్తున్నారు. వర్షాని సైతం లెక్కచేయకుండా హైదరాబాదులోని ఎస్‌పీడీ కార్యాలయం ఎదుట గొడుగులు వేసుకొని పెద్ద ఎత్తున నినదించారు. వనపర్తి జిల్లా నుంచి పెద్ద ఎత్తున కేజీబీవీ సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు తరలి వెళ్లారు. టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య కోశాధికారి హమీద్, తిమ్మప్ప, హన్మంతు, రాధ, సరిత, శ్రీలత, వెంకటమ్మ, చైతన్య ,కౌసర్, తేజశ్వీని, పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా 'కుమార్ దీపక్'

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమితులైన కుమార్ దీపక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2019 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయనను ఇటీవల అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీచేశారు.జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ కుమార్ ప్రదీప్ ను వివిధశాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా విస్తీర్ణం మండలాలు, జనాభా తదితర అంశాలను సిపిఓను అడిగి తెలుసుకున్నారు.నర్సరీల నిర్వహణ, హరితహారం కార్యక్రమ అమలు మొక్కల సంరక్షణ తదితర అంశాలపై డిఆర్డిఏ పిడితో చర్చించారు.పంచాయతీల వివరాలు పచ్చదనం పరిశుభ్రత అంశాలపై డిపిఓతో చర్చించారు.మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల పనులు వివరాలను డీఈఓను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో స్థానిక సంస్థల ఆధీనంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణతో పాటు గ్రామాలు పట్టణాల పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ఈ సందర్భంగా తెలిపారు.నూతన అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింగ్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డిఇఓ గోవిందరాజులు, జడ్పీ సీఈఓ ఉష, తదితరులు ఉన్నారు.



ఎమ్మెస్సీ స్పోర్ట్స్ ఎంట్రన్స్ టెస్ట్‌లో సత్తా చాటిన గిరిజన బిడ్డ..

- తెలంగాణలో బీఎస్సీ స్పోర్ట్స్ పూర్తి చేసిన మొదటి వ్యక్తి
- దేశవ్యాప్తంగా 3వ ర్యాంక్ సాధించిన హరిలాల్

నవతెలంగాణ - ఊరుకొండ



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం జకనాలపల్లి గ్రామ శివారులోని అమ్మపల్లి తండాకు చెందిన రామావత్ హరిలాల్ ఇటీవల నిర్వహించిన ఎమ్మెస్సీ స్పోర్ట్స్ ప్రవేశ పరీక్షలో దేశవ్యాప్తంగా 3వ ర్యాంకు సాధించాడు. ఆల్ ఇండియాలో అన్ని గేములను కలుపుకొని 40 సీట్లు ఉండగా 26 మందిని మాత్రమే ఎంపిక చేశారు.ఈ ఎంపికలో ఆల్ ఇండియాలో అథ్లెటిక్స్ విభాగంలో 3వ ర్యాంకు సాధించాడు. 2019 నుండి 2023 వరకు నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (ఎన్.ఎస్.యు) ఇంఫాల్ మణిపూర్ లో నాలుగేళ్ల కోర్సు బిఎస్సి స్పోర్ట్స్ ను పూర్తి చేడు. తెలంగాణ వ్యాప్తంగా బీఎస్సీ స్పోర్ట్స్ ను పూర్తిచేసిన మొదటి వ్యక్తిగా హరిలాల్ నాయక్ చోటు సంపాదించుకున్నాడు. తండ్రి రవి నాయక్ పెరాలసిస్ తో బాధపడుతుండగా తల్లి కూలి పనులు చేసి కుమారున్ని చదివిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఆ గిరిజన యువకుడు పై చదువులకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నాడు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. .

దివ్యాంగ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన వెంకటస్వామి ఇటీవల మృతి చెందగా వికలాంగుల సంఘం నుంచి ఆర్థిక సహాయం అందించారు. దశదినకర్మ లో పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన పరే ప్రసాద్ అధ్యక్షతన 11016/-ల రూపాయలు బాధిత కుటుంబానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల అధ్యక్షులు రామస్వామి ,నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ పిఆర్ డి, ఐ ఎన్ డి ఐ ఏ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంగోతు శంకర్ , దేవేందర్ , మండల ఉపాధ్యక్షులు విజయ్, లింగాల మండల అధ్యక్షులు చాంద్ పాషా,సాయి రామ్, ఎమ్ఎస్ రెడ్డి, భాస్కర్,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రేపు లక్కీ డీప్ ద్వారా ఎంపిక

నవతెలంగాణ- కందనూలు



జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుండి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను 1వ మరియు 5వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఎంపికకు ఈ నెల 21వ తేదీ శుక్రవారం నాగర్ కర్నూల్ నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో ఉదయం 11 గంటలకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకటో తరగతిలో 88 సీట్ల గాను 214 దరఖాస్తులు, ఐదో తరగతిలో 90 సీట్ల గాను 419 దరఖాస్తులు వచ్చిన మొత్తం 633 దరఖాస్తులను ఈనెల 21వ తేదీ రేపు అనగా శుక్రవారం ఉదయం 11: 00 గంటలకు జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నియమించిన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన డ్రా తీసి విద్యార్థులను ఎంపిక చేయడం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థుల జాబితాను శుక్రవారం ప్రకటిస్తారని, ఆసక్తి కలిగి ప్రవేశాలకు నమోదు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు నిర్ణీత సమయంలోగా హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అందరి సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ

నవతెలంగాణ - తెలకపల్లి

ప్రజలందరి సహకారంతో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపు సాధ్యమని ఏఎస్ఐ అంజయ్య అన్నారు గురువారం సాయంత్రం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై ప్రదీప్ కుమార్ ఆదేశం మేరకు మండల ప్రజలకు కమ్యూనిటీ పోలీసింగ్ , సైబర్ నేరాల అదుపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ రక్షణ శాఖకు సంబంధించిన 100 నంబర్ కి కాల్ చేసి రక్షణ పొందాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే మెరుగైన రక్షణ సేవలు అందించడానికి వీలుంటుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ సేవలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ అంజయ్య తో పాటు కానిస్టేబుళ్ల ఆంజనేయులు, దశరథం, తిరుపతయ్య మండల ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనాలను పెంచాలి

నవతెలంగాణ- తాడూర్

ఉపాధి కూలీల వేతనాలను పెంచాలని బహు జన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంఛార్జ్ గడ్డం విజయ్ అన్నారు. బియంపి పార్టీ ఆధ్వర్యంలో "బహుజన తిరుగుబాటు యాత్ర"లో భాగంగా తాడూరు మండల కేంద్రంలో ఉపాధి హామి పని చేస్తున్న కూలీల స్థితిగతులను గూర్చి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారు చేసిన పనికి దగ్గ కూలి పడతలేదని,వారం రోజులకు కలిపి 600 నుండి 1000 రూపాయలలోపు మాత్రమే కూలీ వస్తుందన్నారు. ఉపాధి హామి కూలీలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ కష్టానికి తగ్గ కూలీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉపాది హామి చట్టం ప్రకారం ఓక రోజుకు కనీసం 275 రూపాయలకు తక్కువ కాకుండా కూలీ ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా రోజుకు 80 నుండి 160 రూపాయలు మాత్రమే ఇస్తూ అమాయక ప్రజలను శ్రమదోపిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉదయం 6 నుండి 12 గంటల వరకు దాదాపు 6 గంటలు పనిచేయిస్తూ వేరే పనిచేసుకోవడాని వీలులేకుండా కేవలం 100 రూపాలకే రోజుమొత్తం పనిచేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా నియోజకవర్గం నాయకులు కల్మారి శేఖర్ , బగరోళ్ళ దామోదర్ మేదానిపేట రాజశేఖర్ పాల్గొన్నారు

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- కోడేరు

భారీ వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విండో డైరెక్టర్ మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి కోరారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు చెరువులు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - కందనూలు



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రైతులందరికీ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని దానిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు రైతుబంధు ద్వారా ఇచ్చే డబ్బులు కూడా ఆయా బ్యాంకులలో ఫ్రీజింగ్ లో పెడుతున్నారన్నారు. రైతులు రుణమాఫీ చేస్తుందని ఎన్నో ఆశలతో ఉన్నారని, నాలుగు సంవత్సరాలుగా ఆ హామీని రాష్ట్ర ప్రభుత్వ నెరవేర్చకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతుబంధు పేరుతో అనేక సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసిందని రైతులకు మోయని భారంగా వ్యవసాయం మారిందన్నారు. అందుకే ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు ద్వారా వచ్చే డబ్బులను సైతం రైతులకు చెల్లించకుండా పాత బకాయిల పేరుతో ఖాతాలను ఓల్డ్ లో పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రైతుబంధు పేరుతో రైతులకు అందుతున్న అనేక రకాల సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు వ్యవసాయం చేయాలంటేనే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఆర్ శ్రీనివాసులు, గీత, దేశ్య నాయక్, ఆంజనేయులు, ఈశ్వర్, శ్రీనివాస్, బాల్ రెడ్డి, శంకర్ నాయక్, అశోక్, బాలస్వామి, శివ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసే విధానంపై అవగాహన తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్


నవతెలంగాణ- కందనూలు



ఈవీఎం, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు వేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూలు సమీకృత కార్యాలయ సముదాయ ఆవరణలో ఈవీఎం, వీవీప్యాట్‌ల ప్రదర్శన కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి ప్రతి రోజు కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ప్రతిరోజు ఎంతమంది ఓటింగ్లో పాల్గొన్నారు..? వారి వివరాలతో పాటు రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతిరోజు సాయంత్రం పోలైన ఓట్ల వివరాలను తెలపాలని కలెక్టర్ అదికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు ఒకటి చొప్పున మూడు ప్రచార రథాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్లకు ఓటు వేయడం ఎలా అనే అంశంపై నేటి నుంచి ఆయా నియోజకవర్గాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు %https://www.nvsp.in% పోర్టల్‌లో తమ ఎపిక్ నంబర్‌ను ఎంటర్ చేసి వివరాలను పరిశీలించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి గోవిందరాజులు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ జాకీర్ అలీ, నాయబ్ తహసీల్దార్ ఎలక్షన్ రాఘవేందర్, ఎలక్షన్ సిబ్బంది కర్ణాకర్, పాల్గొన్నారు.

'పెంట్లవెల్లి కేజీబీవీ ఎస్ఓను తక్షణమే సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ - కందనూలు



జిల్లా విద్యాధికారి కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారన్నారు పాఠశాలలో మౌలిక సదు పాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని వారన్నారు టాయిలెట్స్ బాత్రూమ్స్ కు విద్యార్థులు బయటికి వెళ్తున్నారని విద్యార్థులకు నాణ్యమైన టువంటి భోజనం పెట్ట కుండా నాసిరకమైనటువంటి నీళ్ల చారు అన్నంలో రాళ్లు వస్తున్నాయని విద్యార్థులతోనే ఆదివారం రోజు వంటలు కూడా చేపిస్తున్నారని కనీసం విద్యార్థులను వారి తల్లిదండ్రులు చూడడానికి వస్తే ఎందుకొచ్చిరు ఏం పని మీద వచ్చిందని కేజీబీవీ ఎస్ ఓ గదిరించి మాట్లాడి కనీసం వారి తల్లిదండ్రులను కేజీబీవీ హాస్టల్ లో రాణించే పరిస్థితి లేదని వారన్నారు కావున విద్యార్థులు జైన్ అయిన వారు టీసీలు తీసుకొని తిరిగి వెళ్లిపోతున్నారని వారన్నారు అదేవిధంగా స్నానాలు చేయడానికి నీళ్ల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. బయటి వ్యక్తులు ఎవరైనా వస్తే కనీసం వాళ్లతో లెటర్లు రాపించుకోకుండా బయట వ్యక్తులతో విద్యార్థులకు పంపిస్తున్నారని వారన్నారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు వండుతున్నారన్నారు .ఆదివారం రోజు మధ్యాహ్నం పూట మూడు గంటలకు భోజనం పెడుతున్నారని దీనివల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి వివేక్ మహేష్ పాల్గొన్నారు

పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగించాలి

- ఒంటి కాలిపై నిరసన ప్రదర్శన
- వర్షంలోనూ జిపి కార్మికుల సమ్మె
- బిక్షాటన చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నిరసన

నవతెలంగాణ -బల్మూరు



కోడేరులో..

మండల కేంద్రం బలమూరులో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె గురు వారం వర్షంలోనూ సమ్మె కొనసాగించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నిరంజన్ కొండలు శంకర్ పర్వతాలు గ్రామాల పంచాయతీల కార్మికులు ఉన్నారు.

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శివ రాములు అన్నారు.వంగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 14 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా జనార్దన్ వెంకటయ్య, ఈదమయ్య ,బాలనారి, రేణుక ,లక్ష్మయ్య, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

తెలకపల్లి : జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని రాష్ట్ర రైతు సంఘం కమిటీ నాయకులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం15 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ కార్యక్రమంలో పి నరసింహ ,వ్యవసాయ కార్మిక సంఘం కొల్లాపూర్ మండలం ఉపాధ్యక్షులు" జల్లాపురం సురేందర్ జీపీ కార్మికులు పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 15వ రోజున గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామం పంచాయతీ కార్మిక సంఘం నాయకులు సుబ్బయ్య ,బాలయ్య వెంకటమ్మ నరసమ్మ జంగయ్య పాల్గొన్నారు

బిజినేపల్లి :రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 15వ రోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మికులందరూ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గడ్డి ఆకులు తింటూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి మల్లేష్ మైబూస్ నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు కుసునూరు రామకృష్ణ, శివ ఎల్లయ్య, పర్వతాలు, సురేష్, వెంకటయ్య ,కొండయ్య, లక్ష్మయ్య, ప్రమీల, భాగ్యలక్ష్మి ,శశికళ, కేశమ్మ చిన్నమ్మ ,నాగమ్మ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 15వ రోజున డివిజన్ కార్యదర్శి ల ఉపాధ్యక్షులు శ్రీ ప్రదీప్ రెడ్డి , జిల్లా పంచాయతీ కార్యదర్శులు గౌరవాధ్యక్షులు రాజేష్ మండల కేంద్రానికి విచ్చేసి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కలమండల సుల్తాను, మండల కార్యదర్శి హబీబ్, కోశాధికారి సుగుణ, కార్యదర్శులు వెంకటయ్య, రాధాకృష్ణ,కాసిం, రమాదేవి, ముత్యా లమ్మ, శివ, శ్రీనివాసులు,గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు 15వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వంటి కాలిపై నిలబడి సమ్మె నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి రాములు, ప్రధాన కార్యదర్శి సాయిబాబు, ఉపాధ్యక్షులు శేఖర్, కోశాధికారి శ్రీను గ్రామపంచాయతీ కార్మికులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు ఒంటి కాలుపై నిలబడి చెట్టు ఆకులను తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాలస్వామి, చంద్రయ్య, సిద్దయ్య. ఉదయ్ కుమార్, మహేష్ బిచ్చన్న కాసిం, సిద్దిరాములు ,సాతాపూర్ లక్ష్మయ్య, కే నరసింహ ,ఎస్ రాములు ,వి రాములు ,బాలమ్మ ,ఏ మల్లేష్, ఎల్లమ్మ ,చెన్నమ్మ, గోవిందమ్మ, నాగేంద్రమ్మ ,చెన్నమ్మ ,జంపులు, రవి, రాఘవేందర్, నిరంజ నమ్మ పాల్గొన్నారు.



వంగూరులో..

స్వీపర్లకు కనిసవేతనం రూ. 27 వేలు ఇవ్వాలి: సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం డిఇఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం డి ఈ ఓ గోవిందరాజులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో జీవిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు ఉదయం పాఠశాల ప్రారంభం మొదలు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్కూల్ పిల్లలను అదేవిధంగా ఉపాధ్యాయులను ఆరోగ్యకరంగా ఉంచుతున్న స్వీపర్ల పట్ల ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు అన్ని రంగాల కార్మికులకు వేతనాలు పెంచుతానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు స్కూల్ స్వీపర్లకు 1623 వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారంటే ఎంత దుర్భరమైన పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారా ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎంపీగా ఎన్నికైన వారికి జీవితాంతం పెన్షన్ ఇచ్చే ప్రభుత్వం జీవితమంతా ఉద్యోగంలో పనిచేసిన పెన్షన్ లేకపోవడం ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 27 వేల రూపాయలు చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ ,కోశాధికారి నరసింహ బాలస్వామి, ఉపాధ్యక్షులు నరసింహ ,సలీం సహాయ కార్యదర్శి రామేశ్వరమ్మ, పద్మ ,అలివేల, అర్జున్ ,మామదల్లి రామస్వామి, నారాయణ గౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య జయమ్మ, నారాయణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

25న మైనార్టీ రుణాల ఇంటర్వ్యూలు

నవ తెలంగాణ కందనూలు

మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ మైనారిటీ యువతీ యువకులకు ఈనెల 25న మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో ఇదివరకే మైనారిటీ రుణాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న మైనార్టీ నిరుద్యోగ యువతీ, యువకులు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఇంటి ఇంటికీ టీడీపీ

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామంలో సంప్రదాయ మత్స్య కారులతో కొల్లాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ పగిడాలశ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

'కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం'

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల కేంద్రానికి చెందిన వంగ భాస్కర్ గౌడ్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి నియమించారని భాస్కర్ గౌడ్ తెలిపారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవినిచ్చిన నందుకు శివసేన రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం వచ్చేంతవరకు తను నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా పోరాటాలు చేస్తూ టిఆర్ ఎస్ ప్రభుత్వ మొండి విధానాలను వ్యతిరేకిస్తూ యువకులను కాంగ్రెస్ వైపు తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి వచ్చే విధంగా ముందుకెళ్లాలని ఆయన తెలంగాణ రాష్ట్ర యువకులకు పిలుపునిచ్చారు,టిఆర్ ఎస్ ను గద్దె దించుతామని ఆయన అన్నారు, అదేవిధంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జిలు సురభి దివేది మరియు రమేష్ , ఖలీద్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

నాగర్ కర్నూల్ డిపో ఉద్యోగులందరికీ ఒక తీపి గుర్తు.

కందనూలు : నాగర్ కర్నూల్ డిపో మేనేజర్‌గా ధరమ్ సింగ్ పదహారు నెలలుగా అకుంఠిత దీక్షతో తాను పనిచేసి ఉద్యోగులను కూడా టీమ్ వర్క్ తో పనిచేయించి నేడు బదిలీపై హనుమకొండ డిపోకు వెళ్ళడం నాగర్ కర్నూల్ డిపో ఉద్యోగులందరికీ ఒక తీపి గుర్తు.యాజమాన్యం ప్రవేశపెట్టిన ఒక గొప్ప మార్పుకు శ్రీకారం, గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్, టాక్ట్ ట్రైనింగ్,మున్నగు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. అందరి సహకారంతో డిపోను మొదటి స్థానములో నిలిపారు శబరిమల స్పెషల్‌కు 6బస్ లు, అరుణాచలం యాత్ర కు 2బస్ లు నడిపి జిల్లా భక్తుల నమ్మకం కలిగింది నూతనంగా వచ్చిన డీఎం కి కూడా డిపో ఉద్యోగులు అందరం కలసి కట్టుగా పనిచేసి డిపో ను లాభాల బాటలో నడిపిస్తారని తెలిపారు. సమావేశంలో డిపోఆఫీస్ సిబ్బంది, ట్రాఫిక్ ఇంచార్జి సూపర్వైజర్ లు, గారేజ్ సిబ్బంది పాల్గొన్నారు

మిత్రుడికి కుటుంబానికి అండగా ఉంటాం

తిమ్మాజిపేట : మండల కేంద్రానికి చెందిన కాకి బాల నరసింహ వ్యక్తిగత కారణాలవల్ల గత నెలలో రఉరి వేసుకొని చనిపోయాడు. దీంతో తల్లి,భార్య, పిల్లలు అనాథలుగా మారడంతో, 2003-4 సంవత్సరానికి చెందిన బాల్యమితులు తనతో పాటు చదువుకున్న బాల్యమిత్రులు మృతిచెందిన కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి బాల్యమితులు అందరు కలిసి రూ.54,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు దానం బాలకృష్ణ భైరపగా రాజు కాకినాగేష్ శ్రీను బంగారయ్య శ్రీకాంత్ నరేందర్ జాకీర్ అశోక్ తదితరులు వున్నారు.

ఆటో డ్రైవర్ కార్మికులకు రూ. 20 లక్షల సబ్సిడీ ఇవ్వాలి

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని కల్వకోలు గ్రామంలో శివశక్తి ఆటో డ్రైవర్ల సంఘం, అనుబంధ ఏఐటియుసి గ్రామ కమిటీ ఆధ్వర్యంలోఎఐటియుసిగురువారం జండా కార్యక్రమాన్ని బికే యంయు రాష్ట్ర కార్యదర్శి కోళ్ల యేసయ్య ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి కిరణ్ కుమార్, మారేడు శివ శంకర్ ,మాట్లాడుతు ఆటో డ్రైవర్లకు 20 లక్షల సబ్సిడీ కింద ప్రభుత్వం రుణాలు వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించే పలు చట్టాలను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి ఆటోడ్రైవర్ యూనియన్ కల్వకోలు గ్రామ అధ్యక్షుడు, జనంపల్లి రాముడు, శేఖరు, రాజు,కార్తీకు, బాబు, రేణు, ఆటో డ్రైవర్ కార్మికులు పాల్గొన్నారు,

మణిపూర్ సీఎంను భర్త రఫ్ చేయాలి

నవతెలంగాణ - కొల్లాపూర్

మణిపూర్ సీఎంను భర్త రఫ్ చేయాలని కేవీపీఎస్ కొల్లాపూర్ మండల కార్యదర్శి బత్తిని రాజు అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బత్తిని రాజు మాట్లాడుతూ ప్లీజ్ సేవ్ మణిపూర్ ఆదివాసీ మహిళలకు న్యాయం జరగాలన్నారు. మణిపూర్ లోని మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై నెటీజనులు తీవ్రంగా మండిపడుతున్నారు.మణిపూర్ సీఎంను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్లీజ్ సేవ్ మణిపూర్ అంటూ పోస్ట్ చేస్తున్నారు. మణిపూర్ ఘటన అవమాన కరమని నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంజు ,సత్తి ,గోవర్ధన్ ,శివ చందు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ- కల్వకుర్తి

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వ్యక్తికి కల్వకుర్తి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష తోపాటు రెండు వేల జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆమనగల్లు పట్టణానికి చెందిన డీసీఎం డ్రైవర్ శేఖర్ మద్యం సేవించి వాహనం నడుపు పట్టుబడ్డట్లు ఆయనను న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి చార్లెస్ రాజు బాధితునికి 2000 జరిమాలతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

మండలం పరదిలోని ముష్టిపల్లి గ్రామంలో పల్లె మౌని లింగయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రిందట మృతి చెందింది. ఈ విషయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి 5వేల రూపాయలను కుటుంబానికి ఖర్చుల నిమిత్తం ఇవ్వవలసిందిగా శ్రీనివాసులు యాదవ్ కు తెలిపారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు గురువారం శ్రీనివాస్ యాదవ్, మృతు కుటుంబానికి పరమాశించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని భార్య పల్లమొని లచ్చమ్మకు 5వేల రూపాయల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదరి చంద్రశేఖర్, మల్లేష్, పల్లెమోని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

జిల్లా మత్స్య శాఖ వారి హెచ్చరిక

నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని మత్స్యకారులు ఎవ్వరును కూడా నీటి వనరులలో చేపల వేటకు వెళ్లి ప్రమాదానికి గురి కారాదని జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నీటి వనరుల ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లి ప్రమాదానికి గురి కావద్దని, వర్షాలు తగ్గేవరకు చేపల వేటకు వెళ్ళవద్దని ఆయన ఒక ప్రకటనలో సూచించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలి : కలెక్టర్



జోగులాంబగద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పోలీస్‌అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకు కొత్తగా వచ్చిన డీఎస్పీ పీ. వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్‌ను ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో పుల బొకేతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గద్వాలకు బదిలీ పై సీఐ గా బాధ్యతలు తీసుకున్న ఎన్. శ్రీనివాస్ కలెక్టర్‌కు పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ



బదిలీపై జిల్లాకు వచ్చిన డీఎస్పీ పీ.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ కె. సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. బదిలీలో భాగంగా గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్సై సీహెచ్ శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా ఎస్పీని కలిసి బాధ్యతలు స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదు లపై వెంటనే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని, సమాజానికి మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ సూచించారు.

ఉన్నత పదవులు చేపట్టాలి : అదనపు కలెక్టర్



నారాయణపేటటౌన్ : ప్రభుత్వం కల్పించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. గురు వారం కలెక్టర్ సమావేశ మందిరంలో షె డ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ స్కూల్ లకు డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా పీ.అశోక్ కుమార్



నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పీ.అశోక్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాలములో తన చాంబర్‌కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

మిరప సాగులో మెళకువలు

మల్దకల్ : మండలంలోని విఠలాపురం రైతువేదికలో ప్రముఖ శాస్త్రవేత్త , సంహిత క్రాప్ కేర్ సీఈవో గున్నం శ్యాంసుందర్ రెడ్డి మిరపసాగు, యాజ మాన్యం, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. ఈ రైతు పొలంలో అమర్చుకోదగిన వాతావరణ పరిశీల కేంద్రం, ఏరియల్ డ్రోన్ సర్వే పై వివరి ంచారు. ఈ సదస్సులో సర్పంచ్ కె పురుషోత్తంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవు

ఉండవల్లి : అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు పాఠశాలలకు ప్రభుత్వం గురు, శుక్రవారాలు సెలవు ప్రకటించింది. వర్షం కురుస్తుండటంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితులు దాపు రించాయి. దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షం కారణంగా పాఠశాలలకు చేరుకోలేదు. ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు వెనుదిరిగారు.

కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం అలంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట 14 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ మండల అధ్యక్షుడు లాలన్న, శివా నందు, అఖిల్, మద్దిలేటి, ఏజెంద్రా, సునీల్ గిడ్డమ్మ, దాసు పాల్గొన్నారు.

మక్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అంబాదాస్

మక్తల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా 21వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం రవి కన్వెన్షన్ హాల్‌లో ప్రోగ్రాం చైర్మన్ లయన్ నాగరాజ్ రీజన్ సెక్రెటరీ, కో చైర్మన్ లైన్ సత్య ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథి చిట్టెం రామ్మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అదేవిధంగా చిన్నారి బాలిక ప్రతీక నృత్యం ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా గత 20 సంవత్సరాల నుంచి బడుగు, బలహీన వర్గాల వారికి వివిధ రకాల సేవలను అందిస్తూ డిస్టిక్ 320 లో మంచి గుర్తింపు పొందినదని తెలిపారు. మక్తల్ పట్టణంలో 30 ఎకరాలలో అన్ని వసతులు గల వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడం తన చిరకాల వాంఛని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బి అంబదాస్ రావు బృందం ఎమ్మెల్యేని శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరిం చారు. 2022 23 సంవత్సరంలోనిర్వహించిన కార్యక్రమాలను నివేదిక రూపంలో తెలియజేశారు. లైన్ ఎస్ రమేష్ రావు రీజియన్ చైర్ పర్సన్ , నూతన సభ్యులు శరణప్ప, రవికుమార్ గౌడ్‌చే ప్రమాణస్వీకారం చేయించి నూతన సభ్యులుగా ఆహ్వానించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు అంబదాస్ రావు, కార్యదర్శి ఎం వాదిరాజ్ కోశాధికారి అంజన్ ప్రసాద్ లను అభినందించడానికి లైన్ మల్లికార్జున్ బాలి జోన్ చైర్మన్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ లైన్ జనార్ధన్ వివిధ క్లబ్ ల నుంచి అధ్యక్ష కార్యదర్శులు క్లబ్ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులందరికీ నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మక్తల్ బీమా సభ్యులు లయన్ డీ.బసవ రాజ్, రాజుల ఆశిరెడ్డి, బీ.కొండయ్య,శ్రీనివాస్, వీరేశం,కర్నిస్వామి, నరేందర్, కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్, కావలి తాయప్ప, పృథ్వీరాజ్,ఆడం సత్యనారాయణ, శ్రీనివాస్, రామచంద్రప్ప, బిక్షపతి,అంజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రావణ్‌కుమార్, అరుణ, జయశ్రీ, సుజాత, పద్మావతి పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో మొహ్రాం వేడుకలను నిర్వహించుకోవాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : మొహరం ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొహర్రం పండుగ సందర్భంగా పీర్లను గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా 276 చోట్ల పీర్లను ప్రతిష్ట చేయడం జరుగుతుందని, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పగడ్బందీగా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొహరం పండుగను కుల,మతాలకతీతంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరమత సహనం పాటిస్తూ కులమతాలకు అతీతంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా చూడాలనితంతంతంతంతంతంతంత తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగే మొహరం వేడుకలకు ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు. పోలీసు అధికారులు సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. పీర్ల మసీద్ వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీలు చూసుకోవాలని, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పెట్రో కార్స్, బ్లూ కోట్స్ పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించాలి : కలెక్టర్





జోగులాంబగద్వాల : ఓటు హక్కు వినియోగంకోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురు వారం సాయంత్రం పీజేపీ క్యాంపు లోగల ఈవీఎం గోడౌను ను వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో కలిసి ఓపెన్ చేసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో రెండు నియోజ కవర్గా లలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీవీ ప్యాట్లు తీయడం జరిగిందని, వాటితో ప్రజలకు అవగాహన కలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా 15 కంట్రోల్ యూనిట్లు,15 బ్యాలెట్ యూ నిట్లు, 15వీవీ ప్యాట్‌లపై వివరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో రాములు, తహసీల్దారు గద్వాల్ వెంక టేశ్వర్లు, సూపరి ంటెండెంట్ వరలక్ష్మి, సురేష్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి , బీఆర్ఎస్ సుభాన్, కాంగ్రెస్ శివరాజు, వై ఎస్ ఆర్ సీపీ అఖిల్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా ఓటు వినియోగంపై ప్రతి ఒక్కరికీ స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టరేట్ లో ప్రజావాణి హల్‌లో డిమాంస్ట్రేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీపాట్‌ల ద్వారా ఓటు వినియోగంపై ప్రజలకు స్పష్టతను ఇచ్చి అవగాహనను కల్పించే దిశగా 20 జూలై, 2023 గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించే అవగాహన కార్యక్రమాలను సిబ్బంది విజయవంతం చేయాలన్నారు. అవగాహనను కల్పించే దిశగా మక్తల్ నియోజకవర్గం పాటు ఆర్‌డీఓ.కార్యాలయంతో కలుపుకొని ఈవీఎం, డిమోన్షేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రెండు వాహనాల చొప్పున కంట్రోల్ యూనిట్, బ్యలెట్ యూనిట్, వీవీప్యాట్‌ల ద్వారా గ్రామ పంచాయతీలలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ పీ.అశోక్ కుమార్ (రెవెన్యూ), ఆర్డీఓ రాంచందర్ జిల్లా అధికారులు, తహ సీల్దార్ దానయ్య, ఏ.ఓ నర్సింగ్ రావు , ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి

ఎన్నికల నిబంధనల ప్రకారం నోడల్ అధికారులు పనిచేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల విధి నిర్వహణపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అలోకేషన్ ఆఫ్ అపాయింట్మెంట్ ఆఫ్ నోడల్ ఆఫీసర్స్ ఫర్ వేరియస్ ఆక్టివిటీస్ స్టేట్ అండ్ డిస్టిక్ లెవెల్ ఇంస్ట్రక్షన్స్ పై కలెక్టర్ మాన్ పవర్ శిక్షణ మెటీరియల్ మేనేజ్మెంట్ కంప్యూటర్ రిజిస్ట్రేషన్ సైబర్ సెక్యూరిటీ స్వీప్ లా అండ్ ఆర్డర్ ఈవీఎం మేనేజ్మెంట్ ఎంసీసీ ఎక్స్పెండిచర్ ,మానిటరైజేషన్, బ్యాలెట్ బాక్స్ , పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు గోపాల్, జ్యోతి, కృష్ణమాచారి, వీర స్వామి, హుసైన్, హాథిరామ్, గోవిందా రాజన్, యాదగిరి, మురళి, వేణుగోపాల్, కన్యా కుమారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జగదీశ్వర్, డీటీ రాణి, , రషీద, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం నారాయణపేట పట్టణంలోని శాతవాహన కాలనీలో బీసీ సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం వడ్డించాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. సాయంత్రం విద్యార్థులు సబ్జెక్టుల వారీగా చదువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీలు



నారాయణపేట టౌన్ / జోగుళాంబ గద్వాల : అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట, జోగులాంబ గద్వాల ఎస్పీలు ఎన్. వెంకటేశ్వర్లు, కె. సృజన సూచించారు. గురువారం కురుస్తున్న వర్షాల దృష్ట్యా వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ , టెలీకా న్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీలు అప్రమత్తం చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వ ర్షాల కార ణంగా ఆయా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండా లని అన్నారు. ముసురు వర్షాల కు ప్రజలు జాగ్రత్తగా ఉండాల ని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రమాదం తలెత్త కుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవడం జరుగు తున్నదని తెలిపారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని తెలిపారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కృష్ణానది తీరా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది దగ్గరకు ఈత కోసం వెళ్లరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకో వడానికి వెళ్లరాదని పేర్కొన్నారు. గ్రామాల్లోని చెరువులు, నదు లలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని అన్నారు. వాగులు, వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని, వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదం ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగు, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహంపై ముందస్తు సమాచారం తెలుసు కోవాల న్నారు. ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ అధికారులతో సమ న్వయం చేసు కుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలను జాగృతం చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్ లను, ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు వరద ఉధృతిపై అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు వా గులు నదులు ఉధృతిని అంచనా వేస్తూ వరద ముంపునకు గురయ్యే గ్రామాల్లో టామ్ టామ్ వేయించి ప్రజలను అప్ర మత్తం చేయాలని అన్నారు. వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని ప్రజలు , పిల్లలు ఎవరూ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగృతం చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్– 100 లేదా నారాయణపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 70399, గద్వాల జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ , 87126 70306కు సమాచారం అందించాలని కోరారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- 14 ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానలు మంజూరు

జోగులాంబగద్వాల : మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరా బాదు నందు గద్వాల నియోజకవర్గం లోని మైనార్టీల కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రత్యేకంగా గద్వాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు 14 ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానలను మంజూరు చేయించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మైనార్టీల కోసం గతంలో 9షాదీఖానాలు మంజూరు చేయడం జరిగిందని, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముస్లిం సోదరులకోసం షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడపడుచుల పెళ్ళికి కానుకగా లక్ష 116 అందజేస్తున్నారన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావులకు గద్వాల నియోజకవర్గం మైనార్టీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతు బీమా చేసుకోవాలి : ఏఈఓ

నర్వ : 18/06/2023 వరకు భూమిని పొందిన ప్రతి రైతు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రాయి కోడ్ గ్రామ క్లస్టర్ ఏఈఓ తార పేర్కొన్నారు. రైతుబీమాకు 18నుంచి 59 సంవత్సరాల్లోపున్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. 14/08/1964 నుంచి14/08/2005 మధ్య జన్మించిన వారు మాత్రమే బీమా చేసుకొనుటకు అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో మార్పులు ఉన్నా లేదా నామినీ డీటైల్స్ మార్చాలనుకున్న మీ క్లస్టర్ పరిధిలోని ఏఈఓను సంప్రదించాలని పేర్కొన్నారు. స్వయంగా వచ్చి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మండలంలో 'హరితహారం'



ఉండవల్లి : హరితహారంలో భాగంగా అధికారులు ఖాళీ ప్రదేశాల్లోనూ హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మొక్కలు నాటేందుకు అనువుగా ఉండడంతో అధికారులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటారు. మొక్కలను రోడ్లకు ఇరువైపుల తదితర ప్రదేశాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి, ఏపీవో శంకర్ నాయక్ , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , కూలీలు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్, ఎస్ఐలు

ఊట్కూర్, మాగనూర్/ మరికల్ : కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఊట్కూర్ తహసీల్దార్ తిరుపతయ్య, మాగనూరు ఎస్ఐ , మరికల్ తాహసీల్దార్ రామకోటి , ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయా మండలాల్లో పాటుబడ్డ ఇండ్లు కూలడానికి సిద్ధంగా ఉన్న లీలాలతో పాటు శిథిలమైన కట్టడాలు వద్ద ప్రజలు ఉండరాదని సూచించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, స్తంభాలకు, వైర్లకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అత్యవసర సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జెడ్పీ చైర్‌పర్సన్



జోగులాంబ గద్వాల : ఢిల్లీలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జోగులాంబ గద్వా ల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత దంపతులు, బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి దంపతులు సర్పంచ్ ధనలక్ష్మి అమరవాయి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆలయంలో హుండీని చోరీ..

గట్టు : మండల కేంద్రంలోని అంభా భవానీ ఆలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయం హుండీ ఎత్తుకెళ్లారు. గట్టు హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు.. రోజులాగే పూజారి నాగరాజు బుధవారం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8:30 వరకు ఆలయంలో పూజలు చేసి బుధవారం రాత్రి కూడా గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లారని పేర్కొన్నారు. గురువారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆలయ పూజారి నాగరాజు గుడి తాళాలు తీదామనే సరికి గుర్తు తెలియని దుండగులు గుడి తాళాలు పగలగొట్టి ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లారని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గట్టు పోలీస్ స్టేషన్‌లో తెలుపగా గట్టు హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గుడి పూజారి ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.



ఎంపీడీఓ వినతి



ఊట్కూర్ : గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది సమ్మెలో ఉండడంతో చెత్త సేకరణకు ఇబ్బందులు కలుగుతున్నాయని పెద్దపొర్ల గ్రామస్తులు గురువారం ఉట్కూరు ఎంపీడీవో కాళప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, చెత్త సేకరణ చేసేందుకు కూలీలు ముందుకు రావటం లేదని , దీంతో ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. అధికారులు తాత్కాలికంగా కూలీలకు పెట్టుకొని పని చేయించుకోవాలని ఆదేశాలు ఇచ్చిన గ్రామంలో ఎవరూ చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేయడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి విధులు చేరే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలు, లింగప్ప , లక్ష్మణ్, నర్సిములు , రాజు , అశోక్ , శివరాజ్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు

- టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్

ఊట్కూర్ : బడుగు, బలహీన వర్గాలకుకాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి , గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పులిమామిడి గ్రామంలో డోర్ టు డోర్ క్యాపెన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మక్తల్ నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ , ఆత్మకూరు మండలం మాజీ అధ్యక్షులు రహమతుల్లా , ఊట్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ , జనరల్ సెక్రెటరీ ఇస్మాయిల్ , సురేష్, పులి మామిడి గ్రామ అధ్యక్షులు బాలరాజ్ , మాజీ ఎంపీటీసీ నరేష్, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఎన్. శ్రీనివాస్ , కావలి రవి, గడ్డం శ్రీకాంత్, కేశవ్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

